# నయనద్వంది

కిశోర్

ప్రొద్దున్నే పొద్దున్నే... 

పదయ్యేసరికి రోజూ తయారైనట్లే బ్రేక్‌ఫాస్టుం తర్వాత అంకితాలకి హాజరయ్యాను. రోజూమాదిరే తిరుగుతోంది గడియారం. మిగిలిన ఆఫీసు వాతావరణం యథాతథంగావుంది. బంట్రోతు మిత్రులు పాత బడినవి, తుప్పుపట్టినవీ, వగైరా కాగితాలన్నీ నా కార్ఖానా మీద [బల్ల] వేసిపోయారు.

తప్పని సరిగా మరి!—ఒక్కొక్క కాగితాన్ని సరిచేస్తున్నా. ఇంతలోకే వచ్చిపడిందొక వుపద్రవం. గుండెభాగం మొయ్యలేనంత బరువైంది. ఊపిరితిత్తుల్లో గందరగోళం. ఉచ్ఛ్వాస నిశ్వాసాలకి సెన్సార్ జరుగుతోంది. ఓ విధమైన నొప్పి తెరలు తెరలుగా కాళవాహినిలోని తరంగాల్ని స్ఫురింపజేస్తోంది.

నామట్టుకు నాకు తెలీదు. ఐదు మైళ్ళ దూరంలో రాయపేట హాస్పిటల్ "ఎ" వార్డు 22 నెంబరు బెడ్డుమీద పండుకునున్నాను. మగతపోయి కళ్ళువిప్పేసరికి అన్నయ్య వోవైపు, ఆఫీసరు మరోవైపు దీనంగా నావేపేచూస్తున్నారు. ఆ సమయంలో ఆయన లేకపోతే ఏమైయ్యుండునో?

* * *

నర్సులంటే మొదటినుంచి ఆదో విధంగా వుండేది. అటువంటి ప్రసదవకాశం ఎప్పుడేనా దొరుకుతుందేమోనని శుష్కయత్నాలు చేసేవాణ్ణి. కానీ పర్యవసానం నిస్సారమయ్యేది. నేటికది అప్రయత్నంగా ఫలించింది. దిగులు దిగులుగావున్న రోగుల కుటీరంలో తళుక్ తళుక్‌మని తారామణిమల్లే మెరుస్తోందొక నర్సు.

ఆమె నర్సు. ఆమెతల్లి నర్సట. వాళ్ళ అమ్మమ్మ నర్సట. అంటే తరతరాలుగా వస్తోందన్న మాట నర్సు వదవి. సరే! ఇహనేం! పునాది చాలా ఘట్టిగా వుందన్నమాట. అట్లాగైతే మన బెదిరింపులకేం లెఖ్ఖ! చేస్తుందీవిడ!

రోగి సోదరులు శుష్కించిన దేహాలతోటి హృదయాన్ని కరిగిస్తున్నారు. పాపం, నోరు తెరచేటందుకు ఓపిక లేకపోయినా, ఒక్కొక్క జీవినీ బుజ్జగిస్తూ లాలన పలుకులు రంగరిస్తూ, వేడి దేహాల్ని కొల్చుకుంటూ, రంగేళీ రత్నాల పిల్ల, ధవళవస్త్ర శృంగార సుందరి, దివ్వెల ప్రమాటున జిగేల్ మని మెరుస్తోంది. నా Turn కూడా దగ్గఱ పడుతోంది. సమయం చిక్కింది. ఏవిధంగా ఏడ్పించాలా అని, వాలో నేను ఆలోచిస్తున్నా. సెడన్‌గా ఒక ఆలోచన తట్టింది. చేతులు కనిపించకుండా తిన్నగా ముసుగు పెట్టేశాను. కనుపాపలు రెప్పల మధ్య నిక్కి చూస్తున్నవి.

టక్...టక్...టక్ మంటూ బూట్ల శబ్దం, నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ మృదంగ వాయిద్య సరణిలో అమృతవాకలై వెల్లి విరియించుతోంది. స్టెడీగా నించుని, ఊఁ...అంది పాపమా అమాయకురాలు. కానీ, సమాధానం చెప్పటానికి నిజంగా నిద్రిస్తున్న రోగినైతేగా? ఎన్ని అవాంతరాలనైనా ఎదుర్కొని. మౌనదీక్షని నిర్విఘ్నంగా నడుపాలనుకున్నా.

ముఖమ్మీది దుప్పటిని దొర్లించి వామహస్తానికి కోమలమైన చల్లటి వ్రేళ్ళను తగిలించింది. చేతిని పైకిలేపి నించోపెట్టింది ధైర్యంగా. గుండెలు వేగంగా కొట్టుకుంటూవున్నవి. ఇంతలో "వాయ్ తెరు!"అంది అరవంలో. నోరు తెరిచాను. శుభ్రంగా తుడిచిన పాదరసం పుల్లను నోట్లో పెట్టింది. ఆమె చూపులు తన చిన్న గడియారమ్మీద పొరలుతుంటే—నా నయనద్వయం తన వణకుచున్న పెదవుల మీదికి దూకినై [పల్సు లెక్కిస్తోందన్న మాట!]రెండు మూడు నిముషాలు దొర్లుకుపోయాయి. ఇంకా దొర్లుతునేవున్నై.

చక్కటి పాకంలోవున్న వయస్సు. తెల్లటి బట్టలు, తెల్లటి మొహం. వెన్నపూసవంటి మనస్సు.

అంతా తెలుపే. పాదరసం పుల్ల తెలుపు. నాకిచ్చిన పాలు తెలుపు. లాలించి లాలించి పోసే మందు [ఎంత చేదుగావున్నా] రంగు తెలుపు. నా పట్టు తెలుపు. పరుండిన బెడ్డుతెలుపు. వాతావరణం తెలుపు.

"తెలుపు చెప్పనేల? తెరవకు మేలైన గుణము కల్గెనేని కోటిసేయు." అని లోలోపల పాడుకుంటున్నది కంఠం!

* * *

ఎనిమిది కొట్టింది గోడగడియారం. దీపపు వెలుగుక్రింద తెల్లటి బల్లదగ్గఱ కూచుని జిగేల్ మని మెరుస్తోంది నర్సు. భవనంలోని ప్రజలంతా 'సిష్టర్' అని పిలవటంచేత, ఆమె పేరేమిటో తిన్నగా తెలియకపోయినా—ప్రయత్నించి 'మాధవి' అని తెలుసుకున్నాను. మాధవి నెలా పలుకరించటం? ఏమని పలుకరిస్తే ఎక్కువసేపు మాట్లాడుతుంది?—ఈ విధంగా మనస్సేదో బాధ పడుతుంటే—అదే సమయానికి—సమయంకాని సమయానికి మళ్ళీ ఒకవాగు బయలుదేరింది. మరికొన్ని నొప్పి తెరలు హృదయ కుహురంలోని కవాటాల్ని ఛేదించాయి. నాకు తెలియకుండా నాలో ఏదో విప్లవం చెలరేగింది. రోడ్లమీద ట్రాములకి వేళైపోయింది కాబోలు—నడి బజార్లలో సందడి సన్నగిల్లటానికి కారణం మనుష్యుల గుంపులు పల్చనైయుండొచ్చు. రోగి సోదరులంతా తలలు వాల్చారు. ఎదురుగా ఒక్క మాధవి తక్క మరెవ్వరూ మెలకువతో లేరు.

నాబాధ నెలా గ్రహించిందో 'How are you Mr. Kishore ?" అంది. ఏంచెప్పను సమాధానం?

గుండెలు పట్టి చూపించి [తనవి కాదు సుమా!] "బాధగావుంది. నిద్ర రావటం లేదు" అన్నాను. నామాట వినీ వినిపించుకోకుండా వెళ్ళిపోయిందెక్కడికో! నాకైతే...పట్టరాని ఆగ్రహం ఆవేసించింది. కానీ ప్రయోజనం?

జోనమ్మా! నిద్రా? ఎలావస్తుంది. నాగస్వరం పాడితే శేషుఁడు పడగవిప్పి మైమర్చిపోతాడు. జోకొట్టి బుజ్జగిస్తే పాలపాప కళ్ళు మూస్తుంది. "సోజా సోజా...పాడితే సినిమా జీవికి మగతపడుతుంది. మరి నాకో?...ఎన్నో వూహలు వూహించుకుంటూ, ఎన్నో పునర్నిర్మాణ కార్యకలాప, శృంగార భంగిమాల్ని చిత్రించుకుంటూ, నిద్రతూపులకు—అప్పుడే కళ్ళు మూశాను.

చల్లటి వ్రేళ్ళు హృదయంమీద వీణా శ్రుతులు పలికిస్తున్నవి. పరిమళ తైలం రాస్తున్నది మాధవి. నిజంగా మాధవేనా? పలవరింతలు నన్ను మోసంచేస్తున్నవా? అబ్బ! ఎంచక్కటి మాధవి! వెన్నలాంటి మనసు వేడిగా కొట్టుకునే నాగుండెలమీద కరిగి, మంచువాకై కారిపోతుందా!

అదేనా ఈ పరిమళ ద్రవ్యం?

మాధవి ముఖంలో ఎంత దయ, ఎంత కరుణ, ఎంత ఆదరణ, ఎంత ప్రేమ! ఇంతదేనికి? మాధవి ముఖంలో నేవుండొక కాంతి. ఆ వణికే పెదవుల్లో అలలు—తూగుటుయ్యాలలై వూగుతున్నవా? ఆ వెనుక నోట్లో, ఏ తేనెవాహిని ప్రవహిస్తున్నదో! ఏ మధుస్రవంతి—ఆ పెదవి కట్టలకు కొట్టుకుంటున్నదో, కానీ—ఇంకొక సహచరుణ్ణి ఎలుగెత్తి పిలుస్తోంటే—ఎంత ఆనందం చిందులేసేదీ!! నన్ను కూడా అంత ఘట్టిగాపిలిస్తే ఎంత బాగుండునా అనిపించింది.

* * *

హృదయం తేలికై గాలిలో ఎగిరిపోతోంది. మాధవి సహాయం అవసరమనిపించలేదు. ఆవిడ కళ్ళకేసి నాకళ్ళు తిరిగాయి. మాధవి ఏదిక్కు వెడితే ఆదిక్కుకి నాచూపులు. మాధవి ఎటువేపుచూస్తే ఆ వేపు నాచూపులు. అదేమిటో గానీ, రెండు నిముషాల్లో రెండు వందల మైళ్ళు పరిగెట్టింది నామనస్సు. ఎంచేత చెప్మా?

నర్సు వయనాల్లో, వొలికిసాలికే మా జానకి దీనత్వం; మాధవి మునిపళ్ళలో, మాజానకి కులుకు; మాధవి మణిముఖంలో మాజానకి రూపం. ఏపిలుపు పిలిచినా మిళితమై జానకి స్వరం. జానకి కాదుగదా! నాజానకి! లేకపోతే— నేనంటే అంత అభిమాన మెందుకు? జానకి చూపులు, జానకి రూపులు మాధవిలో నేవుంటే వీళ్ళిద్దరిలో తేడా యేముందీ? కానీ మాధవి సోదరి. మరి జానకో......!

* * *

తెల తెలవారుతోంది. గడియారం ముల్లు ఐదు మీద కూచుని గణగణ మంటోంది దూరంగా. మాధవి మళ్ళీ పాదరసం పుల్లతో ప్రత్యక్షమయింది. ఈసారి నాకెందుకో మాధవి మీద అపురూపమైన జాలి కలిగింది. "సిస్టర్...ఏస్టర్" అని పిల్చాను.

"యస్...ఏంకావాలి"? అంది. "రాత్రంతా జాగారంచేస్తే నీకు మాత్రం కష్టంగావుండదా?" అన్నాను. చిరునవ్వు నవ్వి జేబులోనించి తీసిన తెల్లటి కాగితాన్ని అందించింది.

ఏమిటి? అన్నాను

'డిస్చార్జి' అంటూ వెనక్కిమళ్ళింది.

అప్పుడే తగ్గిపోయిన గుండెనొప్పి మీద ఎంత కోపమొచ్చిందని!

---

"నాన్నా! నాకో తప్పెట కొనియ్యవూ?"

"వద్దురా బాబూ! నన్ను యేడిపిస్తావు."

"లేదు నాన్నా! నువ్వు నిద్రపోయేటప్పుడు మాత్రం వాయిస్తానులే!"

ఎస్. కె. గోవిందస్వామి, మదరాసు.


జై హింద్ ! వందేమాతరం !!



మీకు కావలసిన

- ఖాదీ
- సిల్కు వస్త్రాలను

# ఇంద్రా ఖాది ఎంపోరియమ్‌లో

కొనండి

శుద్ధ ఖద్దరు సిల్కు తయారుచేయువారు :

*Purchase your Silk & Khadi requirements:* From: **INDRA KHADI EMPORIUM,**
**Pure Khadi & Silk Manufacturers,**
109 (Upstair) South Masi St., MADURA.